## పండుగను ఆనందంగా జరుపుకోవాలి


పూర్ణకుమార్, ఫైర్ ఆఫీసర్

బాలానగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగను ఆనందంతో జరుపు కోవాలని సనత్‌నగర్ ఫైర్ ఆఫీసర్ పూర్ణకుమార్ అన్నారు. ఒక ఇంట్లో 5 కిలోలకు మించి టపాసులు కొంటే అగ్నిమాపక, విపత్తు శాఖ అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని ఆయన సూచించారు. శానిటైజర్ రాసిన చేతులతో టపాసులు కాల్చరాదని గుర్తు పెట్టుకోవాలని, కరెంటు పోల్స్, కరెంటు తీగల వద్ద టపాసులు కాల్చకూడదని ఆయన అన్నారు.

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 19, వంకాయ 28, బెండకాయ 35, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 35, కాకరకాయ 31, బీరకాయ 35, క్యాబేజీ 23, బీన్స్ 45, క్యారెట్ 47, గోబి పువ్వు 30, దొండకాయ 18, చిక్కుడుకాయ 65, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 40, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 43, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 21, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 8-10, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 55, లోబా 40, ఆ కాకరకాయ 85. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.


వైద్య శిబిరంలో డా.సంజీవరావు

## సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఆరోఫేజ్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిరంజీవి హాస్పిటల్ ఎండీ డా.సంజీవరావు హాజరై సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆరోగ్యం విషయంలో ఏ మాత్రం సందేహం ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. అనంతరం 50 మందికి రక్త, బీపీ, వెరికోస్ వీన్స్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శివశంకర్ రెడ్డి, కార్యదర్శి సుబ్బరాజు, పాపారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ శిరీష

## కార్పొరేటర్ శిరీష ఎన్నికల ప్రచారం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీతను గెలిపించాలని కార్పొరేటర్ శిరీష బాబురావు ఓటర్లను కోరారు. ఈ మేరకు శనివారం ఒంటేరు ప్రతాప్‌రెడ్డి, సీహెచ్ ప్రభాకర్ గౌడ్‌లతో కలిసి ఆమె ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాల దొంగ అరెస్ట్

చందానగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఇళ్లలో దొంగతనాలు, ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి 2 ద్విచక్రవాహనాలు, 8 గ్రాములు బంగారం, 200 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్న సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. డీఐ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. నారాయన్‌ఖేడ్‌కు చెందిన ముద్దంగి బీమేష్(25) 2019 నుంచి ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లో ఉన్న వస్తువులను, పార్క్ చేసిన ద్విచక్రవాహనాలను దొంగిలిస్తున్నాడు. శనివారం అనుమానాస్పందంగా తిరుగుతుండగా అనుమానం వచ్చిన పోలీసులు అతడిని పట్టుకున్నారు. విచారింగా నేరాలను అంగీకరించాడు. బీమేష్‌పై వివిధ పోలీస్ స్టేషన్లలో 42 బైక్ దొంగతనాల కేసులు నమోదయ్యాయి. చందానగర్, దుండిగల్, మక్తల్, చైతన్యపురి, హయత్‌నగర్ పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి.

## రోడ్లకు ఇరువైపులా బాణసంచా దుకాణాలు

● కొనుగోలుదారుల వాహనాలతో స్తంభించిన ట్రాఫిక్

మియాపూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా మియపూర్, చందానగర్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం ప్రాంతాల్లో రోడ్లకు ఇరువైపులా ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. అనేకచోట్ల కొనుగోలుదారులు తమ వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చెయ్యడంతో భారీగా ట్రాఫిక్ సమస్య ఏర్పడింది ప్రధానంగా మియాపూర్, మదీనగూడ, చందానగర్, గంగారాం, హఫీజ్‌పేట, కొండాపూర్, లింగంపల్లి, నల్లగండ్ల, కొతాగూడ, గచ్చిబౌలి చౌరస్తా, మాదాపూర్, దీప్తిశ్రీనగర్, పాపిరెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో వాహనాల అక్రమ పార్కింగ్‌తో ట్రాఫిక్ స్తంభించింది.

## సెట్విన్ ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ జనరల్ బాడీ సమావేశం

హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సెట్విన్ ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ జనరల్ బాడీ సమావేశం వెంగళరావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో గౌరవ ఉపాధ్యక్షుడు ధర్మపాల్, సొసైటీ వ్యవస్థాపక సభ్యుడు కలీముద్దీన్ ఖాలీద్‌తో పాటు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యవర్గ అధ్యక్షుడు ఎం.కృష్ణారావు, ఉపాధ్యక్షుడు వి.శివనాగిరెడ్డి, కార్యదర్శి బి.శాంతారామ్, ట్రెజరర్ కె.పూర్ణచంద్రరావు, కార్యవర్గ సభ్యులుగా కె.సురేష్‌బాబు, శోభారాణి, విజయలక్ష్మి తదితరులను ఎన్నుకున్నారు.

## శ్రీరాంనగర్‌లో ఉచిత వైద్య శిబిరం

గచ్చిబౌలి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ శ్రీరాంనగర్‌కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చాంద్‌పాషా ఆధ్వర్యంలో అపోలో ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, థైరాయిడ్, కొలెస్ట్రాల్ వంటి టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా చాంద్‌పాషా మాట్లాడుతూ.. భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పేదలకు వైద్యం అందించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు

చందానగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): చందానగర్ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు హోమం చేశారు. స్వామివారికి కల్యాణం చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.


బీసీ బంద్‌తో బాలానగర్ ఫ్లైఓవర్, ప్రధాన రహదారిపై కనిపించని ట్రాఫిక్ రద్దీ


వై జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నేత బండి రమేష్, నాయకులు


ఓల్డుబోయినపల్లి హస్మత్‌పేటలో దుకాణాలు మూయిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

# బీసీ బంద్ ప్రశాంతం

● మద్దతు తెలిపిన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీలు

● బంద్‌లో పాల్గొన్న అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు


బాలానగర్‌లో బంద్‌కు మద్దతుగా రోడ్డుపై బైఠాయించిన నిరసన వ్యక్తం చేస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

బాలానగర్/ఓల్డుబోయినపల్లి/ఫతేనగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనంటూ బీసీ సంఘాలు శనివారం నిర్వహించిన తెలంగాణ బంద్‌కు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీలు సంపూర మద్దత్తు తెలియజేశాయి. బంద్ ప్రభావం అంతగా లేకపోయినప్పటికీ ఆర్టీసీ బస్సులు నడవలేదు. శనివారం ధనత్రయోదశి కావడంతో 11 గంటల తరువాత బాలానగర్ ఓల్డుబోయినపల్లిలో ఉన్న కొన్ని జువెలరీ షాపులు తెరిచారు. బీసీ సంఘాల బంద్‌కు మద్దతు తెలియజేస్తూనే, తమ రెగ్యులర్ కష్టమర్ల కోసం దుకాణాలు తెరిచినట్లు షాపు నిర్వాహకులు వెల్లడించారు.

### ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది..

రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నదని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. బీసీ సంఘాల బంద్‌కు మద్దతుగా పార్టీ నాయకులతో కలిసి ర్యాలి నిర్వహించి వై జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### హస్మత్‌పేట చౌరస్తాలో..


ఫతేనగర్ ఫ్లైఓవర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు

ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ బంద్‌కు సహకరించాలని బీఆర్ఎస్ నాయకులతో కలిసి దుకాణాలు మూయించారు. హస్మత్‌పేట చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం దుబైగేటు రోడ్డుపై బైఠాయించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బాలానగర్‌లో..

బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి డివిజన్ నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. బాలానగర్ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్లకార్డులు, బ్యానర్లతో ర్యాలీ నిర్వహించి ఫతేనగర్ ఫ్లైఓవర్ వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీజేపీ ఆధ్వర్యంలో..

సికింద్రాబాద్ జూబ్లీ బస్‌స్టేషన్ వద్ద ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో కూకట్‌పల్లి బీజేపీ కార్యవర్గ సభ్యుడు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు, ఓల్డుబోయినపల్లి డివిజన్ బీజేపీ నాయకుడు ఏనుగుల తిరుపతియాదవ్, సత్యమూర్తి, శేఖర్, రమేష్, అశోక్, నర్సింగ్‌రావు, శ్యామ్‌సుందర్, అనిల్, రాజు, మల్లేష్, బాలరాజు పాల్గొన్నారు.

### అల్లాపూర్‌లో..

అల్లాపూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ అల్లాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు శనివారం వివేకానంద విగ్రహం వద్ద ధర్నా, అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కార్పొరేటర్ సబీహా బేగం.. బీసీ వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి రిజర్వేషన్లు కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు గౌసుద్దీన్, పిల్లి తిరుపతి, అయిలయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు నాగుల సత్యం పాల్గొన్నారు.

### కూకట్‌పల్లి వైజంక్షన్ వద్ద..

హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బీసీ జేఏసీ బంద్‌లో భాగంగా కూకట్‌పల్లి వైజంక్షన్ వద్ద శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, సీపీఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని డిమాండ్ చేశారు.


కూకట్‌పల్లి వైజంక్షన్ వద్ద బంద్‌లో పాల్గొన్న నాయకులు


అల్లాపూర్‌లోని వివేకానంద విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు


ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో జూబ్లీ బస్‌స్టేషన్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఓల్డుబోయినపల్లి బీజేపీ నాయకులు

## బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**


బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని ఎర్రగడ్డలో ఉన్న ప్రతీ ఇంటికి వెళ్లి వివరించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఎర్రగడ్డలో బూత్ కమిటీ సభ్యులతో సమావేశమైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు దొంగ ఓట్లు నమోదు చేస్తున్నారని, వాటిపై బీఆర్ఎస్ కార్యకర్తలు దృష్టి సారించాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ముస్లింలకు ఎలాంటి సహకారం అందలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో వారికి అందించిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ వచ్చేలా కార్యకర్తలు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కో-ఆర్డినేటర్ సతీష్‌అరోరా, కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్, సంజీవ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## డెకాయ్ ఆపరేషన్లతో పోకిరీలకు దడ

● వ్యభిచార గృహాలపై దాడులు

● పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన షీ టీమ్స్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పరిధిలోని రద్దీ ప్రాంతాల్లో స్కూళ్లు, కాలేజీల వద్ద నిఘా పెట్టిన షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్‌లు నిర్వహించి పోకిరీల భరతం పట్టారు. ఈ నెల 12 నుంచి 17 వరకు నిర్వహించిన డెకాయ్ ఆపరేషన్‌లలో 44 మంది పోకిరీలను అదుపులోకి తీసుకున్నారు. అంతేకాకుండా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అధికారులతో కలిసి గచ్చిబౌలి, మాదాపూర్, నార్సింగ్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని వ్యభిచార గృహాలపై దాడులు చేసి ఐదుగురు యువతులను కాపాడారు. మరో ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. జీడిమెట్ల, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, నార్సింగ్ తదితర పోలీస్ స్టేషన్‌ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఆరుగురు ట్రాన్స్ జెండర్లతో పాటు 12 మంది యువతులను అదుపులోకి తీసుకున్నారు. కమిషనరేట్ పరిధిలో ఉమెన్ సేఫ్టీ వింగ్ సహకారంతో 72 అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన షీటీమ్స్, మూడు ప్రదేశాల్లో కౌన్సిలింగ్ సెషన్లు నిర్వహించారు. ఫ్యామిలీ కౌన్సిల్ ఆధ్వర్యంలో 38 జంటలకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## పార్కుల నిర్వహణ పట్టించుకోరా?

**అసహనం వ్యక్తం చేసిన కార్పొరేటర్**


యూబీడీ ఉద్యోగి సమతను ప్రశ్నిస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): పార్కుల నిర్వాహణ పట్టించుకోరా అంటూ యూబీడీ ఉద్యోగి సమతపై కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు మూడోఫేజ్ ఎల్ఐజీ ఫ్లాట్స్ మధ్యలో ఉన్న మూడు పార్కులను కార్పొరేటర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడారు. పచ్చదనం లేకపోవడం, అపరిశుభ్రంగా ఉండటం, పిల్లలు, పెద్దలు పార్కుకు వచ్చే పరిస్థితులు లేవు. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్షలు వెచ్చించి పార్కులు సుందీకరణ చేపడితే కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్కుల నిర్వహణను పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, నారాయణరాజు పాల్గొన్నారు.

## ధన్వంతరికి నివాళి


ధన్వంతరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ధన్వంతరి జయంతి సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో నాయీబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ధన్వంతరి వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై ధన్వంతరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి ఆయుర్వేద వైద్యుడు ధన్వంతరి అన్నారు. వ్యాధుల నివారణకు ధన్వంతరి ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్య రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, శ్రీనివాస్, యాదగిరి, వెంకటేష్, సతీష్, స్వామి, పోచయ్య, రాజ్‌కుమార్, మల్లేష్, కృష్ణ, నాగేష్, శ్యామ్, భాస్కర్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## రవికుమార్‌యాదవ్‌ను కలిసిన మిత్రహిల్స్ నూతన కార్యవర్గం


రవికుమార్‌తో మిత్రహిల్స్ నూతన కార్యవర్గం

హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ మిత్రహిల్స్ నూతన కార్యవర్గం ఏర్పాటు సందర్భంగా కొండాపూర్‌లోని మసీద్‌బండ కార్యాలయంలో బొల్లంపల్లి సీతారామరాజు ఆధ్వర్యంలో శనివారం నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జీ రవికుమార్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిత్రహిల్స్ కాలనీ వాసులు మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధి కృషిచేయాలని, ఎంపీ విశ్వేశ్వరరెడ్డి చొరవతో పార్కు అభివృద్ధి, మౌలిక వసతులు కల్పించారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్యవర్గం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ప్రశాంత్, రమేష్, సూర్య, శ్రీనివాస్, రమేష్, సభ్యులు పాల్గొన్నారు.

## డెకాయ్ ఆపరేషన్లతో పోకిరీలకు దడ

- వ్యభిచార గృహాలపై దాడులు
- పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన షీ టీమ్స్

**హైదరాబాద్ సిటీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** సైబరాబాద్ పరిధిలోని రద్దీ ప్రాంతాల్లో స్కూళ్లు, కాలేజీల వద్ద నిఘా పెట్టిన షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్‌లు నిర్వహించి పోకిరీల భరతం పట్టారు. ఈ నెల 12 నుంచి 17 వరకు నిర్వహించిన డెకాయ్ ఆపరేషన్‌లలో 44 మంది పోకిరీలను అదుపులోకి తీసుకున్నారు. అంతేకాకుండా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అధికారులతో కలిసి గచ్చిబౌలి, మాదాపూర్, నార్సింగ్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని వ్యభిచార గృహాలపై దాడులు చేసి ఐదుగురు యువతులను కాపాడారు. మరో ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. జీడిమెట్ల, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, నార్సింగ్ తదితర పోలీస్ స్టేషన్‌ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఆరుగురు ట్రాన్స్ జెండర్లతో పాటు 12 మంది యువతులను అదుపులోకి తీసుకున్నారు. కమిషనరేట్ పరిధిలో ఉమెన్ సేఫ్టీ వింగ్ సహకారంతో 72 అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన షీటీమ్స్, మూడు ప్రదేశాల్లో కౌన్సిలింగ్ సెషన్లు నిర్వహించారు. ఫ్యామిలీ కౌన్సిల్ ఆధ్వర్యంలో 38 జంటలకు కౌన్సిలింగ్ ఇచ్చారు.



విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగిస్తున్న విద్యుత్ అధికారులు

## విద్యుత్ అధికారుల బస్తీబాట

**రాయదుర్గం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** గచ్చిబౌలి జర్నలిస్ట్ కాలనీలో సీఎండీ ఆదేశాల మేరకు గచ్చిబౌలి విద్యుత్ శాఖ డీఈ యాదగిరి, ఏఈ భాస్కర్ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది శనివారం ఉదయం బస్తీబాట నిర్వహించారు. వారు కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. పలు చోట్ల కరెంట్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించారు. అక్రమంగా లైన్లపై తీగలు వేసి విద్యుత్ చౌర్యం చేస్తున్నవారిని హెచ్చరించారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.




చెత్త వేసిన వారితోనే తీయిస్తున్న దృశ్యం, రోడ్లను శుభ్రం చేస్తున్న స్థానికులు

## జర్నలిస్టు కాలనీలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

**రాయదుర్గం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** గచ్చిబౌలి గోపన్‌పల్లి జర్నలిస్టు కాలనీ మెయిన్‌రోడ్డు చెత్త డంపింగ్ యార్డుగా మారడంతో కాలనీ సమన్వయ కమిటీ సభ్యులు శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కాలనీలో ఖాళీగా ఉన్న ప్రాంతంలో స్థానికులు రోడ్డు వెంబడి చెత్త వేస్తున్నారు. జీహెచ్‌ఎంసీ సిబ్బంది చెత్త కుప్పలను తొలగిస్తున్నా మళ్లీ అదేవిధంగా వేయడం అలవాటుగా మారింది. దీంతో జర్నలిస్ట్ కాలనీ సమన్వయ కమిటీ సభ్యులు శనివారం ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా రోడ్డు పక్కన చెత్త వేసిన వారిని పట్టుకుని వారితోనే చెత్తను తీసివేయించారు. చెత్తవేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కాలనీ రోడ్లు శుభ్రం చేశారు. కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీరాంనగర్‌లో ఉచిత వైద్య శిబిరం

**గచ్చిబౌలి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** కొండాపూర్ శ్రీరాంనగర్‌కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చాంద్‌పాషా ఆధ్వర్యంలో అపోలో ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, థైరాయిడ్, కొలెస్ట్రాల్ వంటి టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా చాంద్‌పాషా మాట్లాడుతూ.. భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పేదలకు వైద్యం అందించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు

**చందానగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** చందానగర్ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు హోమం చేశారు. స్వామివారికి కల్యాణం చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



రవికుమార్‌తో మిత్రహిల్స్ నూతన కార్యవర్గం

## రవికుమార్‌యాదవ్‌ను కలిసిన మిత్రహిల్స్ నూతన కార్యవర్గ సభ్యులు

**హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** హైదర్‌నగర్ డివిజన్ మిత్ర హిల్స్ నూతన కార్యవర్గం ఏర్పాటు సందర్భంగా కొండాపూర్‌లోని మసీద్‌బండ కార్యాలయంలో బొల్లంపల్లి సీతారామరాజు ఆధ్వర్యంలో శనివారం నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జీ రవికుమార్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిత్రహిల్స్ కాలనీ వాసులు మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధి కృషిచేయాలని, ఎంపీ విశ్వేశ్వరరెడ్డి చొరవతో పార్కు అభివృద్ధి, మౌలిక వసతులు కల్పించారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్యవర్గం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ప్రశాంత్, రమేష్, సూర్య, శ్రీనివాస్, రమేష్, సభ్యులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో డా.సంజీవరావు

## సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

**కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** కేపీహెచ్‌బీ ఆరోఫేజ్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిరంజీవి హాస్పిటల్ ఎండీ డా.సంజీవరావు హాజరై సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆరోగ్యం విషయంలో ఏ మాత్రం సందేహం ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. అనంతరం 50 మందికి రక్త, బీపీ, వెరికోస్ వీన్స్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శివశంకర్ రెడ్డి, కార్యదర్శి సుబ్బరాజు, పాపారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బీసీ బంద్‌లో పాల్గొన్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్



హెచ్‌సీయూ ఆర్టీసీ డిపో వద్ద బంద్‌లో పాల్గొన్న శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ తదితరులు



హెచ్‌సీయూ గేటు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

# బీసీ బంద్ ప్రశాంతం

- మద్దతు తెలిపిన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీలు
- బంద్‌లో పాల్గొన్న అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు

**గచ్చిబౌలి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శనివారం జరిగిన బీసీ బంద్ విజయవంతమైంది. నియోజకవర్గంలోని అన్ని రాజకీయపార్టీలకు చెందిన బీసీ నాయకులు స్వచ్ఛందంగా తరలివచ్చి బంద్‌లో పాల్గొన్నారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమం వియవంతమైంది. నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్దఎత్తున తరలివచ్చి గుల్‌మొహర్‌పార్కు కాలనీ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు స్వస్తి చెప్పాలని, బీసీ రిజర్వేషన్‌లు 42శాతం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని కులాలు, వర్గాలు ఏకమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేలా ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమం ఆగదన్నారు. ప్రభుత్వాలు బీసీలను విస్మరిస్తున్నాయని, ఇప్పటికైనా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. గుల్‌మొహర్ పార్కు చౌరస్తా నుంచి శేరిలింగంపల్లి వార్డు కార్యాలయం వరకు పాతముంబై రహదారిపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, బీసీ నాయకులు బేరి రామచంద్రయాదవ్, సాయన్నముదిరాజ్, ఎంబీసీ చైర్మన్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు. కొండాపూర్ డివిజన్ శ్రీరాంనగర్ చిరాగ్ స్కూల్ వద్ద బీసీ రాష్ట్ర నాయకుడు మాధవరావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో యువత, నాయకులు పాల్గొని బొటానికల్ గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించారు.

### గంగారం హుడా సెంటర్‌లో..

**చందానగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. రాష్ట్ర బంద్‌లో భాగంగా గంగారం హుడా సెంటర్ నుంచి చందానగర్ అంబేడ్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్‌గౌడ్, కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, దొడ్ల వెంకటేష్‌గౌడ్, పూజితాగౌడ్ పాల్గొన్నారు.

### పాక్షికంగా బంద్..

బీసీ రిజర్వేషన్ అమలుపై కోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ బీసీ సంఘాల పిలుపు మేరకు శనివారం తలపెట్టిన రాష్ట్ర బంద్ చందానగర్ డివిజన్‌లో పాక్షికంగా జరిగింది. ఉదయం నుంచే వ్యాపార సముదాయాలు తెరుచుకోగా, ఆర్టీసీ బస్సులు యథాతథంగా నడిచాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు కొనసాగాయి.

### బీసీలను మోసం చేసే పన్నాగం..

**రాయదుర్గం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** బీసీ సంఘాల రాష్ట్ర బంద్ విజయవంతమైందని బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. ఎన్నికల సమయంలో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా రిజర్వేషన్లు అమలు చేయకపోగా బీసీలను మోసం చేసే పన్నాగం పన్నుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బీసీ రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో గుల్‌మొహర్ పార్కు, కొండాపూర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్‌సాగర్, మాజీ కార్పొరేటర్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



మియాపూర్ ఆర్టీసీ డిపో వద్ద బంద్‌లో పాల్గొన్న బీసీ జేఏసీ నాయకులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, మహేష్ యాదవ్, ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, మాధవరావు, పట్టాభి తదితరులు




వివేకానందనగర్ వద్ద జాతీయ రహదారిని దిగ్బంధించిన బీసీ జేఏసీ నాయకులు

### బీసీ జేఏసీ ఆధ్వర్యంలో..

**హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా వివేకానందనగర్, ఆల్విన్‌కాలనీ డివిజన్‌ల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో వివేకానందనగర్ వద్ద జాతీయ రహదారిని దిగ్బంధించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ.. బీసీ బిడ్డలను పదేపదే మోసం చేస్తున్నారని, 42శాతం రిజర్వేషన్ అమలు చేయకపోతే తెలంగాణ ఉద్యమంలా బీసీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.



ఆల్విన్‌కాలనీ డివిజన్ మహాకాళినగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు



ఆల్విన్‌కాలనీ జలకన్య హోటల్ వద్ద ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జిల్లా గణేష్‌నేత, కుమార్‌యాదవ్



మియాపూర్ బస్ డిపో వద్ద నిరసన తెలుపుతున్న ఆల్విన్‌కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు

# నకిలీ పత్రాలతో ప్రభుత్వ భూమి ఆక్రమణ

- నిందితుడిపై కేసు నమోదు

**మియాపూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** ప్రభుత్వ భూమిని ఆక్రమించడంతో పాటు నకిలీ ఫోర్జరీ డాక్యుమెంట్లతో ప్రభుత్వ యంత్రాంగాన్ని మోసం చేసిన ఘటనలో అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డితో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు అమీన్‌పూర్ సీఐ నరేష్ తెలిపారు. నిందితులు ఫోర్జరీ పత్రాలతో మోసం చేసినట్లు అధికారులు ధృవీకరించారని చెప్పారు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 307, 308లలో ఉన్న భూమితో పాటు రంగారెడ్డి జిల్లా పరిధి లోని శేరిలింగంపల్లి మండలం పరిధిలోని మియాపూర్ సర్వే నంబర్ 101లో ఉన్న రూ.10 కోట్ల విలువైన ప్రభుత్వ భూమికి నకిలీ పత్రాలు రూపొందించారు. భూమిని ఆక్రమించిన వీరు మున్సిపల్, హుడా అధికారులను బురిడీ కొట్టించి అనుమతులు తీసుకున్నారు. ఈ మోసం వెలుగులోకి రావడంతో దర్యాప్తు చేసిన అధికారులు నకిలీ పత్రాలు సృష్టించినట్లు గుర్తించి ఫిర్యాదు చేశారు.

### మున్సిపల్ అధికారుల జోక్యంతో..

ఆక్రమించిన భూమిని సర్వే చేసిన రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని తేల్చి కూల్చివేతలు చేపట్టారు. అయితే మరోసారి నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై ఆంధ్రజ్యోతి ప్రభుత్వ భూమిలో ప్రవేటు భవనం శీర్షికతో కథనం ప్రచురించినా రూ.కోట్ల విలువైన భూమి కబ్జాకు గురైనా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారు. మరోవైపు తమ పరిధిలోకి రాదంటూ మియాపూర్, అమీన్‌పూర్ పోలీసులు ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోలేదు. అయితే మున్సిపల్ అధికారుల జోక్యంతో ఎల్‌ఆర్ఎస్ నకిలీదని తేలడంతో సదరు వ్యక్తిపై కేసు నమోదైంది. త్వరలోనే అక్రమ నిర్మాణాలు కూల్చి భూమిని స్వాధీనం చేసుకోవడానికి రంగం సిద్ధమైంది.



ధన్వంతరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

## ధన్వంతరికి నివాళి

**హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** ధన్వంతరి జయంతి సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో నాయీబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ధన్వంతరి వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై ధన్వంతరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి ఆయుర్వేద వైద్యుడు ధన్వంతరి అన్నారు. వ్యాధుల నివారణకు ధన్వంతరి ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్య రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో పోశెట్టి గౌడ్, శ్రీనివాస్, యాదగిరి, వెంకటేష్, సతీష్, స్వామి, పోచయ్య, రాజ్‌కుమార్, మల్లేష్, కృష్ణ, నాగేష్, శ్యామ్, భాస్కర్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాల దొంగ అరెస్ట్

**చందానగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** ఇళ్లలో దొంగతనాలు, ద్విచక్రవాహనాల చోరీకి పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి 2 ద్విచక్రవాహనాలు, 8 గ్రాములు బంగారం, 200 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్న సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. డీఐ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. నారాయన్‌ఖేడ్‌కు చెందిన ముద్దంగి బీమేష్(25) 2019 నుంచి ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లో ఉన్న వస్తువులను, పార్క్ చేసిన ద్విచక్రవాహనాలను దొంగిలిస్తున్నాడు. శనివారం అనుమానాస్పదంగా తిరుగుతుండగా అనుమానం వచ్చిన పోలీసులు అతడిని పట్టుకున్నారు. విచారింగా నేరాలను అంగీకరించాడు. బీమేష్‌పై వివిధ పోలీస్‌స్టేషన్లలో 42 బైక్ దొంగతనాల కేసులు నమోదయ్యాయి. చందానగర్, దుండిగల్, మక్తల్, చైతన్యపురి, హయత్‌నగర్ పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి.

## రోడ్లకు ఇరువైపులా బాణసంచా దుకాణాలు

- కొనుగోలుదారుల వాహనాలతో స్తంభించిన ట్రాఫిక్

**మియాపూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** దీపావళి సందర్భంగా మియపూర్, చందానగర్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం ప్రాంతాల్లో రోడ్లకు ఇరువైపులా ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. అనేకచోట్ల కొనుగోలుదారులు తమ వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చెయ్యడంతో భారీగా ట్రాఫిక్ సమస్య ఏర్పడింది ప్రధానంగా మియాపూర్, మదీనగూడ, చందానగర్, గంగారాం, హఫీజ్‌పేట, కొండాపూర్, లింగంపల్లి, నల్లగండ్ల, కొతాగూడ, గచ్చిబౌలి చౌరస్తా, మాదాపూర్, దీప్తిశ్రీనగర్, పాపిరెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో వాహనాల అక్రమ పార్కింగ్‌తో ట్రాఫిక్ స్తంభించింది.

# బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్‌పల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని ఎర్రగడ్డలో ఉన్న ప్రతీ ఇంటికి వెళ్లి వివరించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఎర్రగడ్డలో బూత్ కమిటీ సభ్యులతో సమావేశమైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు దొంగ ఓట్లు నమోదు చేస్తున్నారని, వాటిపై బీఆర్ఎస్ కార్యకర్తలు దృష్టి సారించాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ముస్లింలకు ఎలాంటి సహకారం అందలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో వారికి అందించిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ వచ్చేలా కార్యకర్తలు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కో-ఆర్డినేటర్ సతీష్‌అరోరా, కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్, సంజీవ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు



యూబీడీ ఉద్యోగి సమతను ప్రశ్నిస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

## పార్కుల నిర్వహణ పట్టించుకోరా?

- అధికారులపై అసహనం వ్యక్తం చేసిన కార్పొరేటర్

**కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** పార్కుల నిర్వాహణ పట్టించుకోరా అంటూ యూబీడీ ఉద్యోగి సమతపై కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు మూడోఫేజ్ ఎల్ఐజీ ఫ్లాట్స్ మధ్యలో ఉన్న మూడు పార్కులను కార్పొరేటర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడారు. పచ్చదనం లేకపోవడం, అపరిశుభ్రంగా ఉండటం, పిల్లలు, పెద్దలు పార్కుకు వచ్చే పరిస్థితులు లేవు. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్షలు వెచ్చించి పార్కులు సుందీకరణ చేపడితే కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్కుల నిర్వహణను పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, నారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

## సెట్విన్ ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ జనరల్ బాడీ సమావేశం

**హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** సెట్విన్ ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ జనరల్ బాడీ సమావేశం వెంగళరావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో గౌరవ ఉపాధ్యక్షుడు ధర్మపాల్, సొసైటీ వ్యవస్థాపక సభ్యుడు కలీముద్దీన్ ఖాలీద్‌తో పాటు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యవర్గ అధ్యక్షుడు ఎం.కృష్ణారావు, ఉపాధ్యక్షుడు వి.శివనాగిరెడ్డి, కార్యదర్శి బి.శాంతారామ్, ట్రెజరర్ కె.పూర్ణచంద్రరావు, కార్యవర్గ సభ్యులుగా కె.సురేష్‌బాబు, శోభారాణి, విజయలక్ష్మి తదితరులను ఎన్నుకున్నారు.

## పండుగను ఆనందంగా జరుపుకోవాలి



పూర్ణకుమార్, ఫైర్ ఆఫీసర్

**బాలానగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** దీపావళి పండుగను ఆనందంతో జరుపు కోవాలని సనత్‌నగర్ ఫైర్ ఆఫీసర్ పూర్ణకుమార్ అన్నారు. ఒక ఇంట్లో 5 కిలోలకు మించి టపాసులు కొంటే అగ్నిమాపక, విపత్తు శాఖ అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని ఆయన సూచించారు. శానిటైజర్ రాసిన చేతులతో టపాసులు కాల్చరాదని గుర్తు పెట్టుకోవాలని, కరెంటు పోల్స్, కరెంటు తీగల వద్ద టపాసులు కాల్చకూడదని ఆయన అన్నారు.

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

**కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 19, వంకాయ 28, బెండకాయ 35, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 35, కాకరకాయ 31, బీరకాయ 35, క్యాబేజీ 23, బీన్స్ 45, క్యారెట్ 47, గోబి పువ్వు 30, దొండకాయ 18, చిక్కుడుకాయ 65, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 40, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 43, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 21, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 8-10, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 55, లోబా 40, ఆ కాకరకాయ 85. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.




రక్తదాన శిబిరంలో పాల్గొన్న సీఐ గడ్డం మల్లేష్

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

● ఏసీపీ పి.నరేష్‌రెడ్డి

**జీడిమెట్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** పోలీస్ అమరుల త్యాగాలను ప్రజలు ఎప్పటికీ మరచిపోరని బాలానగర్ ఏసీపీ పి.నరేష్‌రెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఐ గడ్డం మల్లేష్, సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన మెగారక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. తలసీమియా బ్లడ్‌బ్యాంక్, నిమ్స్ బ్లడ్‌బ్యాంక్‌ల సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో 400 మంది యువత రక్తదానం చేశారు. 300 మందికి ప్రోత్సాహంగా హెల్మెట్లను బహూకరించారు ఈ సందర్భంగా జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ, సమాజంలో ఎంతో మంది చిన్నారుల రక్తహీనతతో ప్రాణాలను కోల్పోతున్నారని, అదే విధంగా ప్రమాదాల్లో గాయపడ్డ వారు సకాలంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్న వారిని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఐ ధనుంజయ, ఎస్‌ఐలు నాయుడు, సత్యనారాయణ, శ్యామ్‌బాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ఎల్‌ఓసీని అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్

## సీఎం సహాయ నిధి ఎల్‌ఓసీ అందజేత

**కుత్బుల్లాపూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** కుత్బుల్లాపూర్ సర్కిల్ పద్మానగర్ ఫేజ్-2కు చెందిన బొమ్మగాని గౌతంకుమార్ కుమారుడు రేయాన్స్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్థానిక నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రేయాన్స్ వైద్య ఖర్చుల కోసం రూ.1.10 లక్షలను మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసీని మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్ శనివారం లబ్ధిదారు కుటుంబ సభ్యులకు అందజేశారు.



గాజులరామారంలో తొలగించని జెండాలు

## ఈ జెండాలను ఎప్పుడు తొలగిస్తారో?

**గాజులరామారం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈనెల 13న గాజులరామారం సత్యగౌరి ఫంక్షన్‌హాల్‌లో 'ఓటు చోరీ' కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు కూడళ్లు, ప్రధాన రహదారులపై కాంగ్రెస్ పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కొన్ని ప్రాంతాల్లోని జెండాలు, ఫ్లెక్సీలను తొలగించిన అధికారులు గాజులరామారం చౌరస్తాలో రోడ్డు మధ్య రెయిలింగ్‌కు కట్టిన కాంగ్రెస్ జెండాలను తొలగించకుండా అలాగే వదిలేశారు. గాలికి ఆ జెండాలు ఊగుతుండటం వల్ల తమ దృష్టి మళ్లి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు అంటున్నారు. వెంటనే ఈ జెండాలను తొలగించాలని కోరుతున్నారు.



రోడ్డుపై దర్శనమిస్తున్న చెత్త కుప్పలు

## తొలగింపునకు నోచుకోని చెత్త

**కుత్బుల్లాపూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి మాణిక్యనగర్ శివాలయం సమీపంలో నాలా వద్ద చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. నాలాకు ఇరువైపులా ఉన్న కాలనీల ప్రజలు చెత్తను తీసుకొచ్చి ఇక్కడ పడేయడం వల్ల డంపింగ్ కేంద్రాన్ని తలపిస్తోంది. వారంలో ఒక రోజు మున్సిపల్ సిబ్బంది చెత్తను తొలగిస్తున్నారని, దీంతో చెత్త అటుగా వెళ్తున్నప్పుడు భరించలేని దుర్వాసన వస్తోందని ప్రయాణికులు తెలుపుతున్నారు. రోజూ చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని, లేదా చెత్తను అక్కడ వేయకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



## పగిలిపోయి ప్రమాదకరంగా..

గాజులరామారం డివిజన్ మెట్‌కానిగూడ ప్రధాన రహదారిలో డ్రైనేజీ పైప్‌లైన్ మ్యాన్‌హోల్ పగిలిపోయి మురుగునీరు రోడ్డుపైకి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మ్యాన్‌హోల్ వాహనదారులు, పాదచారులకు ప్రమాదకరంగా మారింది. సమస్యను తక్షణమే పరిష్కరించాలని స్థానికులు కోరు తున్నారు - **షాపూర్‌నగర్, అక్టోబర్ 18(ఆంధ్రజ్యోతి)**



కొంపల్లి మున్సిపాల్టీలో కమాన్ వద్ద నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



ప్రగతినగర్ మూడు కోతుల చౌరస్తా నుంచి సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ



చింతల్ ప్రధాన రోడ్డులో బంద్‌లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కూన గౌరీష్ తదితరులు

# బీసీ బంద్ పాక్షికం

**కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** బీసీ బిల్లును ఆమోదించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద్వ వైఖరిని నిరసిస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన రాష్ట్ర బంద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పాక్షికంగా జరిగింది. ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆర్టీసీ బస్సు డిపోల్లో బస్సులను నిలిపివేశారు. మధ్యాహ్నం నుంచి బస్సులు రోడ్లపైకి వచ్చాయి. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, బీజేపీ ,బీఆర్ఎస్ తదితర పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆయా ప్రాంతాల్లో తిరుగుతూ దుకాణాలను మూసి వేయించారు. పెట్రోల్ బంక్‌లను సైతం బంద్ చేయించారు. అదే విధంగా బీసీలపై బీజేపీ కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరి నశించాలంటూ బీసీలకు వెంటనే 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని, బీసీ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి బిల్లుకు 9వ షెడ్యూలులో చేర్చాలని శనివారం ప్రగతినగర్‌లో వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. కొంపల్లి మున్సిపల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు సతీష్‌సాగర్, సరితారావు, రాజిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్ని బీసీ రిజర్వేషన్ బిల్లును వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.



కొంపల్లి మున్సిపాలిటీలో బంద్‌లో పాల్గొన్న బీజేపీ నాయకులు




షాపూర్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు



జూబ్లీహిల్స్ బస్ స్టేషన్ ముందు బంద్‌లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ బీజేపీ నాయకులు



ఫర్నిచర్ షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా జ్యోతిప్రజ్వలన చేస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు తదితరులు

# యువత స్టార్టప్‌ల వైపు మొగ్గు చూపాలి

● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

**దుండిగల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) :** యువత ఉపాధి మార్గాలను ఎంచుకోవడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. బాచుపల్లిలో అట్లూరి ప్రణయ్, శ్రియ దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటీరియో బై గోద్రెజ్ ఫర్నిచర్ షోరూంను ఆయన ముఖ్య అతిథిగా హాజరై శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ, ఉన్నత చదువులను అభ్యసించిన యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలని, ఎంపిక కాని పక్షంలో నిరుత్సాహ పడకుండా వ్యాపారాలు, స్టార్టప్‌ల వైపు మొగ్గు చూపాలని అన్నారు. మోదీ ప్రభుత్వం యువత కోసం ఎన్నో రకాల స్టార్టప్‌లు, స్టాండప్‌ల ద్వారా ప్రోత్సహిస్తోందని, యువత ఇలాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధిని పొందడంతో పాటు మరి కొంత మందికి ఉపాధి మార్గాలను చూపడం గొప్ప విషయమన్నారు. వినియోగదారుల మన్ననలను పొందుతూ ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం బీరువాలకు సంబంధించిన అధునాతన లాకర్ల బుక్‌లెట్‌లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధికార ప్రతినిధి మాధవి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎస్. మల్లారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లీగల్ సెల్ ప్రతినిధి సుమన్‌రావు, పార్టీ నాయకురాలు అట్లూరి సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎం వ్యాన్ ఢీకొని వ్యక్తి దుర్మరణం

**దుండిగల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** అతి వేగంగా దూసుకొచ్చిన డీసీఎం వ్యాన్ ఢీకొని ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఈ దుర్ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. జిన్నారం మండలం అన్నారం గ్రామానికి చెందిన కొమ్మరాజుల కుమారస్వామి(40) శనివారం సాయంత్రం సొంత పనిపై స్కూటీపై గండిమైసమ్మ చౌరస్తాకు వచ్చి 6 గంటల ప్రాంతంలో ఇంటికి తిరుగు ప్రయాణమయ్యాడు. సారెగూడెం చౌరస్తాలోని యూ టర్న్ వద్దకు చేరుకోగానే వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన డీసీఎం వ్యాన్ అతడిని ఢీకొట్టి సుమారు 10 మీటర్ల దూరం ఈడ్చుకెళ్లింది. తీవ్రగాయాలై రక్తస్రావం కావడంతో కుమారుస్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. వ్యాన్ ఈడ్చుకెళ్లడం వల్ల మృతదేహం గుర్తు పట్టలేని విధంగా మారింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొనే లోపు వ్యాన్ డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. రోడ్డంతా రక్తం మడుగులా మారడంతో పోలీసులు దానిపై మట్టి పోయించారు. ప్రమాదం వల్ల ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు క్లియర్ చేశారు. మృతుడి జేబులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తంగా గాంధీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.



ఆధార్ కార్డులోని మృతుడి ఫొటో

## పండుగను ఆనందంగా జరుపుకోవాలి

**బాలానగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** దీపావళి పండుగను ఆనందంతో జరుపు కోవాలని సనత్‌నగర్ ఫైర్ ఆఫీసర్ పూర్ణకుమార్ అన్నారు. ఒక ఇంట్లో 5 కిలోలకు మించి టపాసులు కొంటే అగ్నిమాపక, విపత్తు శాఖ అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని ఆయన సూచించారు. శానిటైజర్ రాసిన చేతులతో టపాసులు కాల్చరాదని గుర్తు పెట్టుకోవాలని, కరెంటు పోల్స్, కరెంటు తీగల వద్ద టపాసులు కాల్చకూడదని ఆయన అన్నారు.



పూర్ణకుమార్, ఫైర్ ఆఫీసర్



ధన్వంతరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

## ధన్వంతరికి నివాళి

**హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):** ధన్వంతరి జయంతి సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో నాయీబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ధన్వంతరి వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై ధన్వంతరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి ఆయుర్వేద వైద్యుడు ధన్వంతరి అన్నారు. వ్యాధుల నివారణకు ధన్వంతరి ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్య రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, శ్రీనివాస్, యాదగిరి, వెంకటేష్, సతీష్, స్వామి, పోచయ్య, రాజ్‌కుమార్, మల్లేష్, కృష్ణ, నాగేష్, శ్యామ్, భాస్కర్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదు చేసినా పట్టించుకోరాయె..

**పేట్‌బషీరాబాద్, అక్టోబరు 18 (ఆంధ్ర జ్యోతి) :** విద్యుత్ తీగలకు చెట్టు కొమ్మలు అల్లుక పోయాయి. దీంతో ఆ ప్రాంతంలో ఎప్పుడు ఏ ప్రమాదం వస్తుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పేట్‌బషీరాబాద్ సబ్-స్టేషన్ విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతోనే ఈ ప్రాంతంలో ఎక్కడో ఒక చోట చెట్టు కొమ్మలతో అగ్ని ప్రమాదం జరిగినా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని దుర్గా ఎస్టేట్‌లోని విద్యుత్ తీగలకు చెట్టు కొమ్మలు అల్లుకు పోయాయి.




విద్యుత్ తీగలకు అల్లుకుపోయిన చెట్టు తీగలు

# కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లు..
# పొంచి ఉన్న ముప్పు!

**వర్షం వస్తే ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ చేరుతున్న నీరు**

**వాటి పక్క నుంచి వెళ్లేందుకు జంకుతున్న కాలనీవాసులు**

**ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికుల విన్నపం**



5వ డివిజన్‌లో విద్యుత్ బాక్సుల నుంచి వేలాడుతున్న వైర్లు



టెన్నిస్ పార్కు రోడ్డులో ఫెన్సింగ్ లేని ట్రాన్స్‌ఫార్మర్

**నిజాంపేట, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి):** ఫెన్సింగ్ లేని ట్రాన్స్‌ఫార్మర్ల వల్ల ఎప్పుడు ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 5వ వార్డులోని పలు వీధుల్లో రోడ్డుపక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచె లేదు. వర్షాలు కురిసినప్పుడు ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్న ప్రాంతంలో మోకాళ్లలోతు నీరు నిలుస్తోంది. దీంతో కాలనీవాసులు వాటి పక్క నుంచి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోంది.

● ప్రగతినగర్‌లోని టెన్నిస్ పార్కుకు వెళ్లే రోడ్డులో, మున్సిపల్ కార్యాలయంలో వేలాడుతున్న విద్యుత్ తీగలు, 5వ వార్డులోని జలమండలి పార్కు వద్ద ఫెన్సింగ్ లేని ట్రాన్స్‌ఫార్మర్, అదే వార్డులో విద్యుత్ బాక్సుల నుంచి తీగలు వేలాడుతుండటంతో ఆ ప్రాంతంలో రోడ్లపై రాకపోకలు సాగించేందుకుస్థానికులు భయపడుతున్నారు. ఇటు విద్యుత్, అటు మున్సిపల్ అధికారులు 5 వార్డులోని ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేయించి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.




మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వేలాడుతున్న విద్యుత్ తీగలు



ఫెన్సింగ్ లేని ట్రాన్స్‌ఫార్మర్ పక్క నుంచే వెళ్తున్న చిన్నారులు